23-07-2025
బుధవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక

ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 03 | సంచిక : 60 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



'ఒకే దేశం – ఒకే ఎన్నిక' లేదా ఇండియన్ సిటిజన్‌షిప్ యాక్ట్ వంటి బిల్లులు ప్రవేశపెట్టబడవచ్చని అంచనాలు

# ఆగస్టు 5 ఏం చేస్తారో..

జయభేరి, న్యూఢిల్లీ, జూలై 21:

మోదీ 3.0 ప్రభుత్వం 2025 సంవత్సరానికి సంబంధించిన వర్షాకాల పార్లమెంటు సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 21, 2025 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాలు గతంలో ఎన్నడూ లేని విధంగా 21 రోజులపాటు కొనసాగనున్నాయి. ఈ సమావేశాలు రాజకీయ, భద్రతా, చట్టసభా దృష్ట్యా అత్యంత కీలకమైనవిగా పరిగణించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు ప్రధాన పరిణామాలు దేశ రాజకీయ వాతావరణంలో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి:.. ఒకటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ సందర్శన, రెండోది ఆగస్టు 5న పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హఠాత్తుగా ఢిల్లీకి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సమావేశాలు, ముఖ్యంగా అమిత్ షాతో గంటసేపు, మోదీతో రెండుసార్లు జరిగిన చర్చలు, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భన రాష్ట్రంలోని రాజకీయాల గురించా.. లేక భద్రతా అంశాలా.. లేక సమావేశాల్లో చర్చించబడే కీలక బిల్లులకు సంబంధించిన సన్నాహాలై ఉండవచ్చని విశ్లేషకులు అంచనా

...మిగతాది 2 లో

# అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు అందాలి



- అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి
- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు

జయభేరి, హైదరాబాద్, జులై 22:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.

...మిగతాది 2 లో



## ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

జయభేరి, న్యూఢిల్లీ, జూలై 22:

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. ఆయన రాజీనామా వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ మేరకు ధన్ ఖడ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు సంతకం చేసి లేఖను హోంశాఖకు పంపించారు. కాగా, సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా చైర్మన్ హోదాలో జగదీప్ ధన్ ఖడ్ రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించారు. తొలిరోజు కార్యకలాపాలు ముగిసి సభ మంగళవారానికి వాయిదా పడిన తర్వాత ధన్ ఖడ్ తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్ల ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆయన రాజీనామా లేఖను సమర్పించారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని రాష్ట్రపతిని కోరారు. కాగా, ఉపరాష్ట్రపతితో పాటు పలు పదవులు నిర్వర్తించిన జగదీప్ ధన్ ఖడ్ దేశానికి ఎంతో సేవలందించారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ట్వీట్ చేశారు. వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి ఎనలేని సేవలు అందించారంటూ ప్రధాని మోదీ ఆయన్ను ప్రశంసించారు. జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్యంగా ఉండాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. "జగదీప్ ధంఖర్ కి భారత ఉపరాష్ట్రపతిగా సహా వివిధ హోదాల్లో మన దేశానికి సేవ చేయడానికి అనేక అవకాశాలు లభించాయి. ఆయనకు మంచి ఆరోగ్యం చేకూరాలని కోరుకుంటున్నాను" అని ప్రధానమంత్రి మోదీ ఎక్స్ వేదికగా.. పోస్ట్ చేసిన సందేశంలో పేర్కొన్నారు.




## జైలు గోడల నడుమ నిర్భంధంలోనూ తెలంగాణ నినాదాన్ని వినిపించిన దాశరథి

- కొనియాడిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

జయభేరి, హైదరాబాద్, జూలై 22 :

నా తెలంగాణ కోటి రతనాల వీణ'... అంటూ తెలంగాణ గరిమను, తన సాహిత్యం ద్వారా ప్రపంచానికి చాటిన గొప్ప తెలంగాణ కవి, దాశరథి కృష్ణమాచార్య అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు.. దాశరథి శత జయంతి సందర్భంగా వారి కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. కవిగా, రచయితగా, తెలంగాణ అస్మితను, తన ప్రాంత ప్రజల కష్టాలను, ప్రపంచానికి వినిపించిన తెలంగాణ గర్వించదగ్గ భూమి పుత్రుడు దాశరథి అని కేసీఆర్ అన్నారు. జైలు గోడల నడుమ నిర్భంధంలోనూ తెలంగాణ నినాదాన్ని వినిపించిన గొప్ప వ్యక్తి దాశరథి అని అన్నారు.

## ఇవాళ ఈడీ విచారణకు రానా



జయభేరి, హైదరాబాద్, జూలై 22:

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు.. వదల బొమ్మాళి వదల అంటూ టాలీవుడ్‌ను వెంటాడుతోంది. దీనిలో భాగంగా విచారణకు రావాలంటూ.. దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, మంచులక్ష్మికి తాజాగా ఈడీ నోటీసులు జారీ చేసింది. మరోవైపు మనీలాండరింగ్ మేటర్‌లో గూగుల్, మెటాలపై ఈడీ కొరడా ఝుళిపించింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్, మనీ లాండరింగ్ వ్యవహారాలకు సంబంధించిన దర్యాప్తును ఈడీ అధికారులు స్పీడప్ చేశారు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలకు నోటీసులు జారీ చేసిన ఈడీ, తాజాగా టెక్ దిగ్గజాలు గూగుల్, మెటాలకు కూడా సమన్లు పంపింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో గూగుల్, మెటాలను విచారించనుంది ఈడీ. యూట్యూబ్,

...మిగతాది 2 లో



## స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసి ద్ధం చేయాలి

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు పార్టీ ఆదేశం

జయభేరి, హైదరాబాద్, జూలై 22 :

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశా లు నిర్వహించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు నిర్ణయించారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ నిర్వహించే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ సమావేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసి ద్ధం చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు పార్టీ నేతలను ఆదేశించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు తమ జిల్లాల్లోని ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో ఈ సమావేశాలు నిర్వహించేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశాల్లో పార్టీ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, ఎంపిలు, జెడ్‌పి చైర్మన్లు,

...మిగతాది 2 లో

# కొత్త రేషన్ కార్డు మంజూరు



- సిద్దిపేటలో కొత్త రేషన్ కార్డు ప్రెసిడెంట్ అందజేసిన మంత్రి, ఎమ్మెల్యే

జయభేరి, సిద్దిపేట:

కలెక్టరేట్ లో సిద్దిపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అర్బన్ మండలం మరియు గజ్వేల్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కొండపాక మండలానికి చెందిన లబ్ధిదారులకు. కొత్త రేషన్ కార్డు మంజూరు ప్రొసీడింగ్ లను సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావుతో కలిసి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, దుబ్బాక శాసనసభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్,

...మిగతాది 2 లో

## చుక్ బుక్... చుక్ బుక్ ఔటర్ రింగ్ రైల్..

పేజీ 2

మొదటిపేజీ తరువాయి

## ఆగస్టు 5 ఏం చేస్తారో...

వేస్తున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్, భద్రతా ఆందోళనలను మరింత తీవ్రతరం చేసింది. ఈ డ్రిల్ దాడులు లేదా ముట్టడి వంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సన్నద్ధతను పరీక్షించే లక్ష్యంతో నిర్వహించబడింది.ఆగస్టు 5 ఎన్డీఏ ప్రభుత్వానికి చారిత్రక ప్రాముఖ్యత కలిగిన తేదీ. 2019లో ఆర్టికల్ 370 రద్దు, 2020లో రామమందిర భూమిపూజ వంటి కీలక సంఘటనలు ఈ రోజున జరిగాయి. ఈ సంవత్సరం ఆగస్టు 5న మరో కీలక బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఊహాగానాలు సాగుతున్నాయి. 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' లేదా ఇండియన్ సిటిజన్‌షిప్ యాక్ట్ వంటి బిల్లులు ప్రవేశపెట్టబడవచ్చని అంచనాలు ఉన్నాయి. మోదీ ప్రభుత్వం తన నిర్ణయాలను రహస్యంగా ఉంచి, ఊహించని విధంగా ప్రకటించడంలో పరిచయస్తుడు కావడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది.ఇదిలా ఉంటే ప్రతిపక్షాలు సమావేశాలను స్తంభింపజేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రక్షాళన, ఆపరేషన్ సిందూర్‌లో యుద్ధ విమానాల నష్టం, ఆపరేషన్ ఆపివేత కారణాలు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధ నిలిపివేత సూచనలపై స్పష్టత కోరుతూ ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ విషయాలపై వాడివేడి చర్చలు జరిగే అవకాశం ఉంది. ఇది సమావేశాల సాఫీగా సాగే అవకాశాలను సవాలు చేస్తుంది.ప్రభుత్వం ఈ సమావేశాల్లో 15 బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. వీటిలో 8 కొత్త బిల్లులు, 7 పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఉన్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్–2025 బిల్లు వంటి కొన్ని బిల్లులపై ఇప్పటికే చర్చ జరుగుతోంది. అయితే, ఆగస్టు 5న ప్రవేశపెట్టబడే బిల్లు దేశ రాజకీయాలను మర్చేదిగా ఉంటుందన్న ఊహాగానాలు సాగుతున్నాయిఈ సమావేశాలు కేవలం చట్టసభా కార్యకలాపాలకు మాత్రమే పరిమితం కాకుండా, దేశ రాజకీయ, భద్రతా వాతావరణంపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ పర్యటన, పార్లమెంట్ వద్ద మాక్ డ్రిల్ వంటి సంఘటనలు భద్రతా ఆందోళనలను సూచిస్తున్నాయి. అదే సమయంలో, ప్రతిపక్షాల ఆందోళనలు, కేంద్రం యొక్క రహస్య నిర్ణయాలు ఈ సమావేశాలను ఉత్కంఠభరితంగా మార్చాయి.

## అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు

ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి...**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోదైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు పార్టీ సంసిద్ధం..

కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సీనియర్ నేతలు పాల్గొనాలని అన్నారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీను అమలుచేయకుండా కాంగ్రెస్ చేస్తున్న మోసాలతో పాటు రేవంత్ ప్రభుత్వ అవినీతి, అప్రజాస్వామిక విధానాలు, వైఫల్యాలను గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని కెటిఆర్ దిశానిర్ధేశం చేశారు. రైతుబంధు ఇవ్వకుండా అన్నదాతలకు రేవంత్ సర్కార్ చేసిన ద్రోహాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల నుంచి సాగునీటి నుంచి విద్యుత్ సరాఫరా దాకా అన్నదాతలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని చెప్పాలని పేర్కొన్నారు. ప్రభుత్వ చేతకానితనంతో పాలన అస్తవ్యస్తంగా మారి గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్న సంగతిని ప్రజలకు చెపాప్‌లని కెటిఆర్ పార్టీ నేతలకు చెప్పారు. బిసిలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ సర్కార్ ఆర్డినెన్స్ పేరుతో ఆడుతున్న డ్రామాలను ప్రజలకు విడమిరిచి చెప్పాలని పేర్కొన్నారు. వృద్దులకు పెంచుతానన్న రూ.4 వేల పెన్షన్‌తో పాటు ఆడబిడ్డలకు నెలకు ఇస్తానన్న 2500 రూపాయలతో పాటు ఇతర హామీలను అమలుచేయకుండా కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న ద్రోహాలను విడమరిచి చెప్పాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల తరఫున గత 20 నెలల కాలం నుంచి కాంగ్రెస్‌పార్టీపైన బిఆర్ఎస్ చేస్తున్న ప్రజా పోరాటాలు, నిరసన కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేసేలా పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయాలని సూచించారు.


## ఇవాళ ఈడీ విచారణకు రానా

ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్, షేర్‌చాట్, స్నాప్‌చాట్ ఇలా ఏ యాప్ ట్రెండింగ్‌లో ఉంటే.. అందులో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశారు సెలబ్రిటీలు. ఈ క్రమంలో విచారణలో భాగంగా గూగుల్, మెటాకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు.ఇక బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలని టాలీవుడ్ ప్రముఖ నటీనటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న విచారణకు రావాలని దగ్గుబాటి రానాను ఆదేశించింది. ఈ నెల 30న విచారణకు హాజరు కావాలని ప్రకాష్‌రాజ్‌కు, ఆగస్టు 13న ఎంక్వైరీకి రావాలని మంచులక్ష్మికి నోటీసులు జారీ చేసింది. బెట్టింగ్ యాప్‌లతో జరిగిన అగ్రిమెంట్లు, బ్యాంక్ ఖాతాల వివరాలు తీసుకుని రావాలని టాలీవుడ్ సెలబ్రిటీలను ఆదేశించింది. ఈ వ్యవహారంలో మొత్తం 29 మంది నటీనటులతో పాటు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సలర్లపై విచారణ జరుగుతోంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, విశాఖపట్నంలో పోలీసులు నమోదు చేసిన FIRల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారిస్తోంది.బెట్టింగ్ యాప్‌ల కేసులో గూగుల్, మెటా సంస్థలకు ఈడీ సమన్లు జారీ చేసింది. జులై 28న ఆయా కంపెనీల ప్రతినిధులు తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌లతో మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. తాము విచారణ చేస్తున్నప్పటికీ.. గూగుల్, మెటా సంస్థలు ఇలాంటి యాప్‌లను తమ ప్లాట్‌ఫామ్‌లపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈ టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడమే గాక, వెబ్‌సైట్ల లింక్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నాయని ఈడీ పేర్కొంది.బెట్టింగ్స్ యాప్స్ వల్ల తెలంగాణలో ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆన్‌లైన్ యాప్స్‌ను విచ్చలవిడిగా ప్రమోట్ చేయడంతో ప్రజలు కూడా ఆకర్షితులై వాటిలో డబ్బులు పెట్టి నష్టపోయారు. కొందరు లక్షలాది రూపాయలు కోల్పోయారు. దీంతో బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ప్రమోటర్స్‌గా ఉన్న సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్స్ పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.. ECIR నమోదు చేసింది. ఇది పోలీసులు నమోదు చేసే ఎఫ్ఐఆర్ లాంటిదే. బెట్టింగ్ యాప్స్ ప్రమోటింగ్ చేసినందుకు కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఈడీ గుర్తించి ఈసీఐఆర్ నమోదు చేసింది. మనీ లాండరింగ్ కోణంలో కూడా ఈడీ దర్యాప్తు సాగుతోంది.

# చుక్ బుక్... చుక్ బుక్

# ఔటర్ రింగ్ రైల్.. వచ్చేస్తుందోచ్..

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సరికొత్త నిర్ణయం.
తెలంగాణలోని ఎనిమిది జిల్లాల మీదుగా 14 మండలాలను కలుపుకుంటూ 392 కిలోమీటర్లు.
రూ. 12,070 కోట్ల భారీ నిధులతో ఔటర్ రింగ్ రైలు..
ఔటర్ రింగ్ రోడ్డు చూశాం.
ఇప్పుడు అవుటర్ రింగ్ రైలు..
తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముకల, మణిహారంల, సరికొత్త రైల్వే రహదారికి పునాది పడింది
కేంద్ర రైల్వే శాఖ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్ణయంతో ఇన్నర్ ఔటర్ రింగ్ రోడ్డు ను కనెక్ట్ చేసే విధంగా ఔటర్ రింగ్ రైల్ రాబోతున్న తరుణంలో పూర్తి విషయాలను జయభేరి సగర్వంగా అందిస్తున్న కడారి శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్ట్ కలం ద్వార ఈ కథనంలో తెలుసుకుందాం.



జయభేరి, హైదరాబాద్ :

8 జిల్లాలు, మెదక్ సంగారెడ్డి రంగారెడ్డి యాదాద్రి నల్లగొండ ఇలా 14 మండలాలు మీదుగా 392 కిలోమీటర్ల దూరంలో ఔటర్ రింగ్ రైల్ ఈ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి ముఖచిత్రంగా మణిహారంగా మారబోతోంది. నిజానికి హైదరాబాదులో కూడా జిఎం హెచ్ , హెచ్ఎండిఏ ఇలా ఒకదానికి ఒకటి కనెక్ట్ చేస్తూ హైదరాబాద్ ఇప్పటికే అవుటర్ రింగ్ రోడ్డు ద్వారా, ఎంఎంటీఎస్ రైలు రాకపోకల విషయంలో రవాణా సౌకర్యం అతి సులువు చేసింది. దీంతోపాటు పెరుగుతున్న జనాభాకు సంబంధించి రహదారుల విస్తరణలో భాగంగా వాహనాలే కాకుండా కేంద్ర రైల్వే శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయంతో ఔటర్ రింగ్ రైలు తెలంగాణ అభివృద్ధికి చిహ్నంగా మారబోతోంది. దాదాపు 12,070 కోట్లతో నిర్మితమవుతున్న ఔటర్ రింగ్ రైలు 26 కొత్త రైల్వే స్టేషన్ లతో తెలంగాణ ఎనిమిది జిల్లాలు అభివృద్ధి పథంలో సాగనున్నాయి. హైదరాబాదులో ఎంఎంటీఎస్ రైలు ద్వారా ప్రయాణానికి సులువుగా మారిన విషయం మనందరికీ తెలిసిందే.. అది కూడా ఇప్పుడు ఎక్కువ రద్దీతో పోటీ పడుతుండడం రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా హైదరాబాదులో ఎంఎంటీఎస్ కూడా జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ వీటితోపాటు ఔటర్ రింగ్ రోడ్ ను కనెక్ట్ చేసుకుంటూ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రూపురేఖలు దిద్దుకుంటుంది. నిజానికి ఓ ఆర్ ఆర్ వల్ల ట్రాఫిక్ కొంతమేరకు తగ్గిన ఔటర్ రింగ్ రైలు ద్వారా ప్రయాణం ఎంత దూరమైనా అతి సులువుగా చేరుకునే విధంగా ఔటర్ రింగ్ రోడ్డు లైన్ కి కనెక్ట్ చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోనుంది. హెచ్ఎండిఏ ద్వారా 7500 కిలోమీటర్లు మేరా అభివృద్ధి జరిగిన సంగతి మనందరికీ తెలిసిందే. ఇక ఔటర్ రింగ్ రైలు రావడం ద్వారా తెలంగాణకు వెన్నెముకగా మారనుంది. రీజనల్ రింగ్ రోడ్డు రైల్ ద్వారా ఎగుమతుల విషయంలోనూ దిగుమతుల విషయంలోనూ రవాణా సౌకర్యం అతి సులువు కానుంది. దీంతో ఇండస్ట్రియల్ కారిడార్ డ్రై పోర్ట్ కారిడార్ ఎగుమతులు దిగుమతుల విషయంలో ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

**ఔటర్ రింగ్ రైలు రావడం ద్వారా తెలంగాణకు ఎటువంటి అభివృద్ధి జరగనుంది!?**

**ఔటర్ రింగ్ రోడ్డు ద్వారా అతి సులువుగా ప్రయాణం సాగించే సౌకర్యం మనకు ఇప్పుడు ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఇక ఔటర్ రింగ్ రోడ్డు తరహాలోనే అవుటర్ రింగ్ రైలు రావడం ద్వారా దాదాపు 8 జిల్లాల్లో 26 కొత్త రైల్వే స్టేషన్లు నూతనంగా ఏర్పాట అయ్యే అవకాశం ఉంది. దీంతో ఒక్కొక్క రైల్వే స్టేషన్ లో ఉపాధి ఉద్యోగ అవకాశాలతో పాటు వ్యాపార సముదాయాలు అభివృద్ధి మౌలిక సంక్షేమ వసతులు ఇలా ప్రతిదీ అభివృద్ధిగా అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాకుండా అవుటర్ రింగ్ రైలుకు కావలసిన భూమి సమీకృతం చేయడంలో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆలోచనలతో ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. ఔటర్ రింగ్ రైలు ద్వారా 26 కొత్త రైల్వే స్టేషన్ లోని ఆ యొక్క ప్రాంతాల్లో నూతనంగా గృహ సముదాయాలు ఏర్పడడం కంపెనీలు చిన్న పెద్ద పారిశ్రామిక వ్యాపార రంగాలు ఏర్పాటు జరిగి తద్వారా ఆర్థికంగా ప్రజలు మెరుగుపరడానికి ఉపయోగపడుతుంది. తెలంగాణ అభివృద్ధి దిశంగా ఓఆర్ఆర్ హైదరాబాద్ అభివృద్ధి ఎంత జరిగిందో మనందరికీ తెలుసు. ఇదే కోవలో ఔటర్ రింగ్ రైలు ద్వారా రవాణా సులభతరం చేస్తూ 26 కొత్త రైల్వే స్టేషన్ల పరిధిలోని ప్రజల జీవన విధానాన్ని ఆర్థికంగా మెరుగుపడే అవకాశం ఎంతో కనిపిస్తుంది.**

ముఖ్యంగా ఈ రైల్ సిస్టం బుకింగ్ సిస్టం బిజినెస్ కి



కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

సోషల్ నెట్వర్క్ ఎక్కువగా చేసుకోవడానికి అవకాశం రవాణా సులభం చేసుకోవడం తద్వారా ఎంసిఎ జిహెచ్ఎంసి కూడా ఎలా అయితే ఒకటికి ఒకటి కనెక్టివిటీ కలిగి గమ్యస్థానాన్ని సులువుగా చేరుకునే అవకాశం ఉంటుందో ఔటర్ రింగ్ రైలు ద్వారా సోషల్ నెట్వర్క్ ను ఎక్కువగా చేసుకునే అవకాశం ఉంటుంది. ఇది ప్రజా ఆమోదయోగ్యంగా ఉండాలి. 8 జిల్లాలను టచ్ చేస్తూ ఔటర్ రింగ్ రైలు వెళ్లడం ద్వారా టౌన్షిప్ అభివృద్ధి ఎక్కువగా జరుగుతోంది. తెలంగాణలోని పాత పది జిల్లాలలోని ఎనిమిది జిల్లాలు ఇప్పుడు సరికొత్త రూపును దిద్దుకొనుంది.

**ఈ ఔటర్ రింగ్ రైలు ద్వారా కొత్తగా ఏర్పడే 26 రైల్వే స్టేషన్ల ద్వారా ప్రజల యొక్క కనీస అవసరాలతో పాటు ఉండడానికి ఇల్లు పని చేసుకోవడానికి ఉపాధి ఇలా అభివృద్ధి దిశగా ముందుకు నడుస్తూ హైదరాబాదుకు చేరుకోవడానికి గమ్యం సులువుగా వ్యాపార లావాదేవీలు జరుపుకోవడానికి సులభతరంగా ఉంటుంది. ఒకప్పుడు అనగా 30 సంవత్సరాల క్రితం హైదరాబాదుకి రావాలి అంటే ఎంతో సమయం పట్టేది. కానీ ఇప్పుడు అలా కాదు అవుటర్ రింగ్ రోడ్డు పడ్డ తర్వాత కొంతమేర దూరం పెరిగిన తొందరగా గమ్యాన్ని చేరుకునే అవకాశం ఉంది. దీనికంటే సులువుగా అవుటర్ రింగ్ రైలు ద్వారా 26 కొత్త రైల్వే స్టేషన్ల ద్వారా తెలంగాణ ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం కనిపిస్తోంది.**

సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యసాధనలో ప్రతి అడుగును ఆలోచిస్తూ రాబోయే తెలంగాణలో పూర్తిగా ఔటర్ రింగ్ రైలు ద్వారా తెలంగాణ వెన్నెముకగా ఉండే ఈ రైలు మార్గం పూర్తిగా అభివృద్ధి దిశలో ముందుకు పోతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా గుర్తింపు పొందడానికి అన్ని విధాల కృషి చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు ఇంకా తుదిమెరుగులు దిద్దుకోవలసిన అవకాశం ఉంది.

12 వేల డెబ్బై కోట్ల భారీ పెట్టుబడితో సాగే ఈ ఔటర్ రింగ్ రైలు 8 జిల్లాలను టచ్ చేస్తూ 14 మండలాల మీదుగా 392 కిలోమీటర్ల మేర రైలు మార్గం ఏర్పడనున్న నేపథ్యంలో 26 కొత్త రైల్వే స్టేషన్లు తెలంగాణ రాష్ట్రంలో అవతరించబోతున్నాయి. రైల్వే స్టేషన్లు ఒక్కొక్క 14 మండలాల్లో జరుగుతున్న నేపథ్యంలో అక్కడి జీవన పరిస్థితి రోడ్డు రవాణా పరిస్థితి వ్యాపార ఉపాధి హార్దిక సోషల్ నెట్వర్కింగ్ ఇలా ప్రతిరంగం ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం మెండుగా కనిపిస్తోంది. రైజింగ్ తెలంగాణ దిశగా తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు అడుగులు వేస్తోంది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వెల్కమ్ టు తెలంగాణ అనే నినాదంతో పారిశ్రామిక రంగల వారికి ఆహ్వానం పలుకుతున్న నేపథ్యంలో తెలంగాణ ముఖచిత్రం తెలంగాణ వికాసం ఆర్థిక రంగాల్లో ప్రథమంగా మారనుంది. ముఖ్యంగా ఔటర్ రింగ్ రైలు కావలసిన ల్యాండ్ ను ప్రభుత్వం ప్రజా ఆమోదంతో సరైన నిర్ణయం తీసుకొని ఔటర్ రింగ్ రైలు ఈ ప్రాజెక్టును సఫలీకృతం చేయాలని మనమందరం కోరుకుందాం.

## కొత్త రేషన్ కార్డు మంజూరు

జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, సిద్ధిపేట అర్బన్, కొండపాక తాసిల్దారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల నూతన రేషన్ కార్డులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పథకాలను పొందేందుకు అర్హత పొందుతారు. ప్రభుత్వ హామీ మేరకు రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎవరు ఊహించలేదు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కానీ పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేపట్టింది. 9 వేల కోట్ల రూపాయలను సన్నబియ్యం పంపిణికి రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చు చేసింది. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు చాలామంది లబ్ధిదారులు వండుకొని తినకుండా అమ్మేవారు. కానీ ఇప్పుడు ప్రజలు ప్రభుత్వం సరఫరా చేసే సన్న బియ్యాన్ని సంతోషంగా తింటున్నారు. నాణ్యమైన సన్న బియ్యం సరఫరా అయ్యేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజా పాలన ద్వారా నెరవేరుస్తున్నాము. 1970 సంవత్సరాల్లో ఇందిరమ్మ బీద ప్రజలకు అసైన్ భూములను పంపిణీ చేసింది. ఇండ్లను నిర్మించి ఇచ్చారు. వారి స్ఫూర్తితో 12 సంవత్సరాల క్రితం కూడా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చాము. ప్రతి నియోజకవర్గంనకు 3500 ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాము. వాటిని మరింత పెంచడానికి ముఖ్యమంత్రి ని కోరడం జరిగింది.

లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి. 400 నుండి 600 చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మించుకుంటే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. ఇండ్లు కట్టుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ముందస్తు రుణాలను అందిస్తున్నాము. బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందించడం జరిగింది.

సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ.. రేషన్ కార్డుల పంపిన నిరంతర ప్రక్రియ. ప్రజల అవుసరాలను బట్టి పంపిణి జరుగుతుంది. కొత్తగా కార్డులను పొందిన వారికీ ఈ నెల నుంచే సన్నబియ్యం పంపిణీ చేయాలి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యంలో నూకలు ఎక్కువగా ఉండి అన్నం ముద్దగా అవుతుందని ఆరోపణలు వస్తున్నాయి. నాణ్యమైన బియ్యం సరఫరా చేసేలా ప్రభుత్వం పర్యవేక్షించాలి. జిల్లా అభివృద్ధికి మంత్రి సహకరించాలి.




## 11 వేల యూట్యూబ్ చానెల్స్ పై వేటు

జయభేరి, న్యూఢిల్లీ, జూలై 22:

అసత్య ప్రచారాలను వ్యాప్తి చేస్తున్నాయనే కారణంతో వివిధ దేశాలకు చెందిన సుమారు 11 వేల యూట్యూబ్ ఛానళ్లను తాజాగా గూగుల్ తొలగించింది. వీటిలో చైనా, రష్యాకు చెందిన ఛానళ్లు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. ఇలా వేటు పడిన వాటిలో ఒక్క చైనాకు చెందినవే 7,700 ఉన్నట్లు గూగుల్ పేర్కొంది. అవి భారత్‌లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా పార్టీకి సంబంధించి ప్రచారాలు చేస్తున్నట్లు గుర్తించింది. ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ప్రశంసిస్తూ కంటెంట్‌ను పోస్టు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే రష్యాకు చెందిన 2 వేలకు పైగా యూట్యూబ్ ఛానళ్లను తొలగించినట్లు వెల్లడించింది. నాటో, ఉక్రెయిన్‌లను విమర్శిస్తూ రష్యాకు మద్దతుగా సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు గుర్తించామని గూగుల్ పేర్కొంది. అంతేగాక రష్యాలోని పలు సంస్థలకు సైతం ఈ ఛానళ్లతో సంబంధాలు ఉన్నట్లు తెలిపింది. చైనా, రష్యాతో పాటు ఇజ్రాయెల్, తుర్కియే, ఇరాన్, ఘనా, అజర్‌బైజాన్, రొమేనియాకు చెందిన యూట్యూబ్ ఛానళ్లను కూడా తొలగించినట్లు వెల్లడించింది. ఆయా దేశాలకు చెందిన యూట్యూబ్ ఛానళ్లు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా, శాంతి భద్రతాలకు విఘాతం కలిగించేలా నిరాధార వార్తలు, కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నందున చర్యలు తీసుకున్నట్లు గూగుల్ స్పష్టం చేసింది.

# లక్ష్మాపూర్ లో అక్రమ లే ఔట్..

- అంతా కాగితాల పైనే మ్యాపింగ్
- అనుమతులు నిల్లు విక్రయాలు పుల్లు
- భూ దందాలో అధికారుల హస్తం
- వెంచర్ అయితే ఏంటి అంటున్న కమిషనర్

**జయభేరి, మూడు చింతలపల్లి, జూలై 22 :**








గత ప్రభుత్వం మూడుచింతలపల్లి మండల అభివృద్ధికి ఎసీఏస్ నిధులను కేటాయించి అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. దీంతో మూడుచిం తలపల్లి శవవే గంగా అభివృద్ధి చెందింది. దీంతో మూడుచింతలపల్లి మండలం మేడ్చల్ జిల్లాలోనే ఒక ప్రత్యేక గుర్తింపు పొందింది. మూడుచింతలపల్లి మండలం బిజినెస్ కు అడ్డాగా మారి వ్యా పార సామ్రాజ్యం ఏర్పాటు చేసుకుంది. దీంతో అక్కడి భూములను కొనుగోలు చేసేందుకు ప్రజలు మక్కువ చూపసాగారు. ప్రస్తుత ప్రభుత్వం మూడుచింతలపల్లి మండలాన్ని నూతన మ ఎన్సిపాలిటీగా ఏర్పాటు చేసి ప్రకటించింది. దీంతో మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చుట్టు పక్కల భూముల ధరలకు రెక్కలొచ్చి ఒక్కసారిగా ఆకాశాంనంటాయి. కొద్ది రోజులు మామూలుగా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రస్తుతం జోరందుకుంది. దీంతో రియల్ వ్యాపారులు వ్యవసాయ భూములను వెంచర్లుగా వేసి ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. ఒక్కరు వెంచరు చేసి విక్రయిస్తే మరొకరు ఫామ్ ల్యాండ్ పేరిట దందా కొనసాగిస్తున్నారు. ఈ తతంగం అంతా అధికారులను కలుపుకొనే కొనసాగిస్తున్నారని పలువురు అంటున్నారు.

**అంతా కాగితాల పైనే... నిబంధనలు గాలికి**

లక్ష్మాపూర్ లో సర్వే నంబరు 367 లోని సుమారు రెండు ఎకరాల 27 గుంటల వ్యవసాయేతర భూమిలో ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. లే ఔట్ చేయాలంటే ముందుకు ప్రభుత్వానికి ఫీజు చెల్లించి నాలా కన్వరన్ చేసి హెచ్ఎండీఏలో అనుమతులు తీసుకుని వెంచరు ఏర్పాటు చేయాలి. కానీ ఇక్కడ మాత్రం అవేమి పటించుకోకుండా ప్రభుత్వ నిభందనలను తుంగలో తొక్కి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా అధికారులు మాత్రం కన్నెతి చూడకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదికారులు అంతా మేనేజ్ అంతా మేమే చూస్కుంటాం అంటూ ఒక కాగితం పైనే మ్యాపింగ్ వేసి అకాశాన్ని అరచేతిలో చూపిస్తూ ప్లాట్లను అమాయక ప్రజలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇది అక్రమ మెచర్ అని తెలియక ప్లాటుకొనుగోలు చేసిన వారు నిండా మునుగుతున్నారు. కొనుగోలు చేసిన ప్లాటు లో ఇంటి నిర్మాణం చేపట్టాలంటే అనుమతులు తీసుకోవాలి వెంచరరుకే అనుమతులు లేవంటే ఇక ఇంటికి ఏలా వస్తాయి అని అధికారులు చెప్పెసరికి ప్లాటు యజమానులు లబోదిబోమంటున్నారు. ప్లాట్లు అమ్ముకున్నా మనకు సంబంధం లేదు పని జరగద్దు కమీషనర్ స్టైల్ మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో కమీషనర్గా విధులు నిర్వహిస్తున్న కమీషనర్ స్టైలే వేరు రూటే సెపరేటు. లక్ష్మాపూర్ లో ఆక్రమ వంచర్ వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారంటే ఓ అవునా షర మామూలేగా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. సరే అయితే వెంచర్ చేసారంట చూడండి నోటీసులు ఇవ్వండి పని ఆపించండి కాని ప్లాట్లు అమ్ముకుంటే మాత్రం మనకు సంబంధం లేదని సిబ్బందికి హుకూం జారీ చేయడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దర్జాగా కడిలు పాతి మగ్గు పోసి దర్జాగా విక్రయిస్తుంటే సార్ మాత్రం చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చాం ఏమి అనుమతులు ఉన్నాయి ఏమి లేవు చూడాలి కదా అని కుంటి సాకులు చెప్పడం కొస మెరుపు.

**అధికారుల చేతి వాటం....**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ సాక్షిగా గూడుపుటాని కొనసాగుతోందని అడిగేవారు లేరు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అధికారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రతీ అక్రమం వెనకాల అధికారుల హస్తం ఉందని వారికి తలిసే జరుగుతున్నాయని సలహాలు కూడా ఇసు న్నారని అంటున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాల్సిన అధికారులే ముడుపుల కోసు పక్కదారి పడుతున్నారు. ఒక్క అడుగు అభివృద్ధి వైపు నినాదంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే అధికారులు మాత్రం పది అడుగులు అక్కమం వైపు వేస్తున్నారు. ఇప్పటికైనా ఆధికారులు స్పం దించి అక్రమ లే ఔట్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**3. నోటీసులు జారీ చేస్తాం..**

**పవన్ కుమార్,**
మూడుచింతలపల్లి మున్సిపల్ కమీషనర్.

లక్ష్మాపూర్లో అక్రమ వెంచర్ వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని మా దృష్టికి రాలేదు. పరిశీలిస్తాం. నోటీసులు జారీ చేస్తాం ఏమి అనుమతులు ఉన్నాయో లేవో చూస్తాం.



## అమరవీరులకు ఘన నివాళులు

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో... చలో గన్ పార్క్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై అమరులైన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ.... రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఇందుకు అనుగుణంగా, ఒక కమిటీ వెంటనే ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలి.. సంక్షేమ పథకాలు లో 20 శాతం కోటా ఉద్యమకారులకి కేటాయించాలి... తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అమరవీరుల సాక్షిగా విన్నవించుకున్నాం. కార్యక్రమంలో పట్లోళ్ల సురేందర్, ఓరుగంటి ఆనంద్, దయానంద్, గగన్ కుమార్, జానకి రెడ్డి, కొండా స్వామి, వీర స్వామి, కొంతం యాదిరెడ్డి, జగన్ యాదవ్, ఐలయ్య, కుమారస్వామి, జ్యోతి రెడ్డి, శ్యామల, రజనీకాంత్, ప్రసన్న, నరేందర్ గౌడ్, ఆర్కే భూపాల్, జనిగ విష్ణు కిరణ్ కుమార్, సుదర్శన్, కృష్ణ, శీలం స్వామి, భాను ప్రకాష్, శివ్ కుమార్ నేత, నవీన్, భాస్కర్, శ్రీధర్ రాష్ట్ర కమిటీ ఉద్యమకారులు 33 జిల్లాల ఉద్యమ నాయకులు నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సేయింట్ మేరీస్ పాఠశాలలో గోరింటాకు సంబరాలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని సేయింట్ మేరీస్ హైస్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు చేతులకు గోరింటాకు పెట్టుకొని గాజుల సవ్వడి సందడి చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు గోరింటాకు పెట్టి వాటి విశిష్టతను వివరించారు. విద్యార్థినులు పాటలు పాడుతూ ఒకరి చేతికి మరొకరు గోరింటాకు పెడుతూ,ఎర్రగా పండిన చేతులను చూసి మురిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బల్ల నక్షత్రం మాట్లాడుతూ.. ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం తెలుగు సంస్కృతిలో ఒక ముఖ్యమైన సంప్రదాయమని అన్నారు. ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది స్త్రీలకు, మహిళలకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని, ఆనందాన్ని కలిగిస్తుందని, గోరింటాకులో ఉండే సహజ లక్షణాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27 కుమ్మర శ్రావణమాస తొలి బోనాల జాతర



**జయభేరి, దేవరకొండ :**

కుమ్మరుల బోనాల జాతరను జయప్రదం చేయండి తోటపల్లి కిరణ్ గ్రామాలలో హిందూ సంప్రదాయ ప్రకారం నిర్వహించుకునే శ్రావణ మాస తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలని దేవరకొండ కుమ్మరి శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తోటపల్లి కిరణ్ అన్నారు తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27 ఆదివారం ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద నిర్వహించే కుమ్మర శ్రావణమాస తొలి బోనాల జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం అధ్యక్షురాలుగా ఏడుకొండల సత్యవతి వెంకటేశం అధ్యక్షురాలుగా వ్యవహరిస్తుందన్నారు ఏడుకొండల వెంకటేశం సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కుమ్మర శాలివాహన తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలని అన్నారు. దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా కుమ్మరులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. మంగళవారం కమిటీ అధ్యక్షురాలు ఏడుకొండల సత్యవతి ఆధ్వర్యంలో బోనాల జాతర కరపత్రాన్ని విడుదల చేశారు హాలో తెలంగాణ రాష్ట్రంలో కుమ్మరులు తయారుచేసిన కుండతో తొలి బోనం సమర్పించడం మా కులానికి గౌరవ ప్రధమన్నారు ప్రతి ఒక్కరు మట్టి కుండలోని అమ్మవారికి బోనం సమర్పించాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్యక్రమంలో ఏడుకొండల వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, బిక్షపతి, వెంకటేశ్వర్లు, అంజయ్య, ఏరుకొండ రాము, బొడ్డుపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శీతల భవాని పండగ



**జయభేరి, తుర్కపల్లి, జూలై 22 :**

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో మంగళవారం శీతల భవాని పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శీతల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలను చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బద్దు నాయక్, మాజీ సర్పంచ్ మహేందర్ నాయక్ ,బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, హీరా లాల్, పట్టు, సంతోష్ ,నరేందర్ ,అమర్ ,శంకర్, తండావాసులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆశ్రయిమటూ వ్యభిచారం

**జయభేరి, తిరుపతి, జూలై 22:**

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలంలోని ఒక గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న యవ్వారాన్ని పోలీసులు బయట పెట్టారు. చెర్లోపల్లిలో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి చేశారు. ఒక ఇంటిని అద్దెకు తీసుకుని దాదాపు రెండేళ్లుగా రహస్యంగా వ్యభిచారం చేయిస్తున్న విజయ అనే మహిళ యవ్వారాన్ని బయట పెట్టారు. గ్రామస్తులకు తెలిసినా ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో గుడి పక్కనే సాఫీగానే నడుస్తూ వచ్చింది. గంగాధర నెల్లూరు సీఐ వాసంతికి సమాచారం రావడంతో రంగంలోకి దిగింది. గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న యవ్వారాన్ని బయట పెట్టింది. గంగాధర నెల్లూరు మండలం బాలగంగన్నపల్లికి చెందిన విజయ అనే మహిళ ఈ వ్యభిచార గృహానికి నిర్వాహకురాలని పోలీసులు గుతించారు. గతంలోనూ చిత్తూరు, జీడి నెల్లూరులో ఇలాంటి వ్యభిచార గృహాలను నిర్వహిస్తూ విజయ పట్టుబడింది. పలు ప్రాంతాల నుంచి యువతులను పిలిపించి షెల్టర్ ఇస్తున్న విజయ.. గత కొంతకాలంగా ఈ పనిలోనే ఉన్నట్లు పోలీసులకు తెలిసింది. ఈ మేరకు విజయపై నిఘా పెట్టిన పోలీసులు చెర్లోపల్లిలోని గుడి పక్కనే ఇంటిలో యువతులను ఉంచి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో నిర్వాహకురాలు విజయతో పాటు ముగ్గురు యువతులు, ఇద్దరు యువకులు ఉన్నారు. తిరుపతి, కుప్పం, తమిళనాడుకు చెందిన యువతులుగా గుర్తించిన పోలీసులు.. దాడి సమయంలో పరారైన వారిని పట్టుకునే పనిలో ఉన్నారు. యువతులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ వాసంతి.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..

- ముగ్గురు మృతి

**జయభేరి, శివకాశీ, జూలై 22:**

తమిళనాడులో ఓ బాణసంచా ఫ్యాక్టరీ లో పేలుడు సంభవించింది. పేలుడు సంభవించి ముగ్గురు మృతి చెందగా,మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన శివకాశీ సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఒక్కసారిగా పేలుడు చోటు చేసుకోవడంతో ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు ప్రాణభయంతో పరుగులు తీశారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఉప్పల్ హనుమాన్ నగర్ కాలనీ సమస్యలపై పరమేశ్వర్ రెడ్డికి వినతి పత్రం

**జయభేరి, ఉప్పల్ :**



ఉప్పల్ హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని కలిసి కాలనీ సమస్యలు వివరించడం జరిగింది. ఉప్పల్ టు చిలుకనగర్ వెళ్లె మెయిన్ రోడ్డులో హనుమాన్ నగర్ కమాన్ పక్కన ఉన్న రోడ్డుకు అడ్డంగా ఒక చిన్న కాలువ ఉంది.

అది చాలా సంవత్సరాల క్రితం వేయడం జరిగింది. గత కొద్ది రోజుల క్రితం మెయిన్ రోడ్డు పక్కన బీరప్పగడ్డ, శ్రీనగర్ కాలనీ వైపు ఉన్న కాలువలు పెద్దగా చేశారు. కానీ హనుమాన్ నగర్ కమాన్ దగ్గర రోడ్డుకు అడ్డంగా ఉన్న కాలువను మాత్రం పెద్దగా చేయకపోవడం వల్ల వర్షకాలం పై నుంచి వచ్చే వర్షం నీరు ఫ్లో ఎక్కువై ఆ చిన్న కాలువ నుంచి ఔట్ ఫ్లో వెళ్లలేక రోడ్డుపై ఓ పెద్ద చెరువును తలపిస్తుంది. ఆ వర్షం నీరు మొత్తం మా కాలనీలోకి రావడంతో హనుమాన్ నగర్ కాలనీ ప్రజలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమస్యపై మందముల పరమేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది.

వెంటనే ఈ సమస్యను పరిష్కరించవల్సిందిగా హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆయనను కోరడంతో మందముల పరమేశ్వర్ రెడ్డి కాలనీ ప్రజల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు గంటా రవీందర్ రెడ్డి, కోమటి రెడ్డి కృష్టారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, తొల్పునూరి నవీన్ కుమార్ గౌడ్, తరువు రమేష్, తండు రాము గౌడ్, పెద్ది అమరేందర్ రెడ్డి, ఇట్టిరెడ్డి రామచంద్రారెడ్డి, కనికె శ్రీరాములు ముదిరాజ్ పాల్గొనడం జరిగింది.

## దేవేందర్ నగర్ కాలనీ పేస్ 2 నూతన కార్యవర్గం ఎన్నిక

- కాలనీ అధ్యక్షులుగా చిన్నం గణేష్
- ప్రధాన కార్యదర్శిగా బైరు మధు
- కోశాధికారిగా పారుపల్లి సోమనరసింహ

**జయభేరి, మేడిపల్లి :**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ పేస్టు అధ్యక్ష ఎన్నికల లో విజయం సాధించి, పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జన్న రాజు, దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు అధ్యక్షులు చిన్నం గణేష్, ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మేడ్చల్ జిల్లా బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తాని, కాలనీలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి కాలనీ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని అన్నారు.

అనంతరం కాలనీ అధ్యక్షులు చిన్న గణేష్ మాట్లాడుతూ.. దేవేందర్ నగర్ కాలనీ అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్యలు ఉన్న తీరుస్తానని అన్నారు. అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు బైరుగొండ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బైరు మధు, కోశాధికారి పారుపల్లి సోమనసింహ, ముఖ్య సలహాదారులు సత్తయ్య ,యాదగిరి, అంజయ్య, బాలేశం, ఉపాధ్యక్షులు బడక సోములు, జోగు ఆంజనేయులు, భీమగోని రవి గౌడ్, మన్నె గోవర్ధన్, ఉప కోశాధికారులు కర్ర బీరప్ప, మల్యాల రాజశేఖర్, ఎస్కే అబ్దుల్లా, కప్పే బిక్షపతి ,గొడుగు కరుణాకర్, ఏనుగు భాస్కర్, చిన్నం రాములు, గిరి, బొంగు మల్లేష్, తాటిపల్లి నాగరాజు, తాటిపల్లి సాయికుమార్, తుప్పలు శ్రీశైలం, శ్రీశైలం, మల్లయ్య, మేనయ్య, సోమయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

**జయభేరి, సూర్యాపేట, జూలై 22:**



సూర్యాపేట జిల్లా మెల్ల చెర్వు మండలం రామాపురం గ్రామంలో ఒక షెడ్ లో కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠాను స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సాయం తో అరెస్టు చేసారు...మేళ్లచెరువు మండలం రాంపురం గ్రామానికి చెందిన తోట శివ శంకర్ అను వ్యక్తి సూర్యప్రకాష్ అను వ్యక్తి ఇల్లు మరియు షెడ్ లో సుమారు 832 లీటర్ల స్పిరిట్ ను నిల్వ ఉంచారు... ఖాళి బాటిల్స్ లో స్పిరిట్ ను నింపి క్యాప్స్ బిగించి నకిలీ లేబుళ్లని అతికించి అమ్మే ప్రయత్నం చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేర కు హైదరాబాద్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సూపరిండెంట్ అంజిరెడ్డి ఆధ్వర్యం లో హుజూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తో కలసి సంయుక్తం గా దాడులు నిర్వహించారు..ఈ దాడుల లో 832 లీటర్ల స్పిరిట్ తో పాటు 326 లీటర్ల బాటిల్ లో నింపబడిన 38 కాటన్ల mc విస్కీ బాటిల్స్ ను నకిలి లేబుల్స్ మరియు ఎక్సైజ్ హీల్స్ తో పాటు స్వాధీనం చేసుకున్నారు..



## కామ్రేడ్ అచ్యుతానందన్ ఆశయ సాధన కృషి చేయాలి

జయభేరి, తుర్కపల్లి, జూలై 22 :

కామ్రేడ్ అచ్యుతానందన్ ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ మాజీ ముఖ్యమంత్రి కమ్యూనిస్ట్ అచ్యుతానందన్ కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడని, ఆయన్ను కోల్పోవడం బాధాకరమని అన్నారు. కేరళ అసెంబ్లీకి 7 పర్యాయాలు ఎన్నికయ్యారని, రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకునిగా పని చేశారని, 2006 నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగా పని చేశారని అన్నారు. ఆయన పదవీ కాలం అంతా శ్రామికులు, పేదలకు సంక్షేమం కోసమే పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ వెంకటేశం, నాయకులు బరిగే రాములు, సోమొల్ల గణేష్, జ్వాలా నాయక్ పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక

- ఆధ్వర్యంలో పలు ఇంట్లో దోమల మందు పిచికారి



జయభేరి, చర్ల, జులై 22 :

చర్ల మండల పరిధిలో ఉన్న కొయ్యూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆధ్వర్యంలో మలేరియా ప్రభావిత ప్రాంతమైన క్రాంతి పురం, గొల్లగూడెం, రేగుంట, కొత్తూరు, కేశవపురం గ్రామాలలో ప్రతి ఇంట్లో దోమల మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలం మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలు సాధ్యమైనంతవరకు దోమలు పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రై డే పాటించాలని. ఇంటి పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. నిద్రించేటప్పుడు దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, మరి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


## రోజా షోలో పవన్ మూవీ ప్రమోషన్స్హ

- నిధి ప్రమోషన్.. రోజా రియాక్షన్



జయభేరి, హైదరాబాద్, జూలై 22:

జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొత్త సినిమా హరిహర వీరమల్లు జులై 24న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎప్పుడో కరోనాకి ముందు మొదలైన ఈ ప్రాజెక్ట్ దాదాపు ఐదేళ్ల పాటు ఆపసోపాలు పడి ఎట్టకేలకి రిలీజ్ కాబోతుంది. పవన్ కళ్యాణ్ తాజాగా ఓ ప్రెస్ మీట్ నిర్వహించి అనంతరం ప్రీ రిలీజ్ ఈవెంట్ లో సందడి చేశారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ మొత్తాన్ని తన భుజాలపై మోస్తూ తిరుగుతోంది హీరోయిన్ నిధి అగర్వాల్. తాజాగా వీరమల్లు ప్రమోషన్స్ కోసం జీ తెలుగులో ప్రసారమవుతున్న డ్రామా జూనియర్స్ సీజన్ 8కి నిధి వచ్చింది. ఇందుకు సంబంధించిన ప్రోమోపై ఓ లుక్కేద్దాం. ఈ షోకి సుడిగాలి సుధీర్ హోస్ట్ అన్న విషయం తెలిసిందే. అసలే సుధీర్.. పవన్ కళ్యాణ్‌కి వీరాభిమాని. దీంతో నిధి అగర్వాల్ రాగానే మాములు హడావిడి చేయలేదు. పవర్‌ఫుల్ షోకి పవర్‌స్టార్ గారి టీమ్ యాడ్ అయితే వచ్చే కిక్కే వేరప్పా అంటూ నిధి అగర్వాల్‌కి వెల్కమ్ చెప్పాడు. ఇక నిధి రాగానే ఎప్పటిలానే తన పులిహోర మొదలుపెట్టేశాడు. ఈ ప్రపంచంలో నాకు తెలిసిన అద్భుతాలు రెండే రెండు.. ఒకటి ఆ చైనా వాల్.. రెండు నిధి అగర్వాల్ అని చెప్పగానే హీరోయిన్ తెగ పొంగిపోయింది. ఇక సుధీర్ ఊరుకుంటాడా విధి, గది, నిధి, ఏది అంటూ ప్రాసలో మరో నాలుగు లైన్లు విసిరాడు. దీంతో నిధి ముసిముసినవ్వులతో వెలిగిపోయింది. ఇక డ్రామా జూనియర్స్ చిచ్చరపిడుగులు ఇద్దరూ నిధి కోసం పాట లిరిక్స్ మార్చేసి తెగ పొగిడారు. వీళ్ల పెర్ఫామెన్స్ చూసి అనిల్ రావిపూడి తెగ నవ్వుకున్నారు. రోజా కూడా బాగానే ఎంజాయ్ చేశారు. ఇక ఈ ప్రోమో చూసిన ఆడియన్స్ తెగ కామెంట్లు పెడుతున్నారు. బయట రాజకీయంగా రోజా ఎన్ని కామెంట్లు చేసినా సినిమా విషయానికొస్తే మాత్రం అలాంటివేం చూడరు అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. ఖచ్చితంగా హరిహర వీరమల్లు చిత్రం మంచి విజయం సాధించాలని షోలో రోజా ఖచ్చితంగా చెప్పి ఉంటారని అంటున్నారు. మరి ఎపిసోడ్ ఎలా ఉందో చూడాలి.



# బందైన బస్సులు..
# మన్యంలో మార్గానికి మోక్షమెన్నడు

- అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసీ ప్రాంతం
- నరకానికి మార్గాలుగా రహ(దారుణంగా)రులు.
- ఏండ్లు గడుస్తున్నా అభివృద్ధి సున్నా.. పట్టించుకోని పాలకులు.
- అలసత్వంలో అధికారులు.. నరకయాతన పడుతున్న మండల వాసులు.
- వెంకటాపురం టూ భద్రాచలం బందైన బస్ సౌకర్యం.
- మండల ప్రజల కష్టాలు దరిచేరేదెన్నడు
- వెంకటాపురం టూ యకన్నగూడెం అడుగడుగునా చెరువుల్లా తలపిస్తున్న గుంతలు.
- ఇసుక లారీలతో మరింత చిద్రమైన రహదారి...



జయభేరి, నూగూరు/ వెంకటాపురం :

స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ మన్యంలో అభివృద్ధికి నోచుకోకుండా ఇంకా ఆమడ దూరంలోనే ఉంది..ప్రజల కష్టాల కన్నీళ్లను కనీసం పట్టించుకునే నాదులే కరువయ్యారు.. ప్రధాన రహదారి చిద్రమై మూడేళ్ళు కావస్తున్నా.. కనీసం పట్టించుకునే వారే లేరు.రోడ్డంతా అడుగడుగునా గుంతలతో నరకానికి మార్గాలుగా దర్శనమిస్తున్నాయి.ప్రజల కష్టాలు కన్నీళ్లు తీరుస్తామని ప్రమాణాలు చేసి ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన పాలక వర్గాలు సైతం కనీసం మన్యంలో మార్గానికి చొరవ చూపకపోవడంపై మండల వాసులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అభివృద్ధిని కాంక్షించే అధికారులు సైతం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తూ ప్రజల హక్కులను కాలరస్తున్నారు.కనీసం అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి పోవాలన్నా చిద్రమైన రహదారితో ప్రజలు చితికి పోతున్నారు..దీనికి తోడు ఇసుక లారీల వల్ల మరింత చిద్రమై వెంకటాపురం టూ భద్రాచలం మార్గం మూసుకపోయింది..ప్రజల అవస్థలను తీర్చకుండా అధికారులు అలసత్వంన్ని ప్రదర్శిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వెంకటాపురం భద్రాచలం ప్రధాన రహదారి దుస్తితి పై పలుమార్లు పలు పత్రికల్లో వస్తున్నప్పటికీ,ప్రజలు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అధికారులు పాలకులు చలించడంలేదంటూ బహిరంగనే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంకటాపురానికి బస్సులు బంద్ అయ్యి నెల కావస్తున్నప్పటికీ బస్సులను పునరుద్ధరించే నాధులే లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాజేడు, వెంకటాపురం ప్రజలు భద్రాచలంతో పూర్వం నుంచి ఎన్నో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. ఏదైనా అనారోగ్యానికి గురై ఆసుపత్రికి పోవాలన్నా భద్రాచలం పట్టణాన్ని సందర్శిస్తారు. కాగా గత నెల రోజుల నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ అవ్వడంతో అనారోగ్యానికి గురైన బాధితులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.ఒక ప్రక్క రోడ్డు చిద్రమై ప్రయాణమే ప్రాణ సంకటంగా ఉంటే,మరో ప్రక్క ఇసుక లారీలు ఇష్టానుసారంగా ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ రోడ్ల పైనే నిలిపివేసి రాకపోకలకు అడ్డుగా నిలుస్తూ అనునిత్యం ట్రాపిక్ జామును సృష్టిస్తూ ద్విచక్ర వాహన దారులకు, ప్రైవేట్ వాహనాలను నడిపే వారికి దుమ్ము ధూళితో చుక్కలు చూపిస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు యకన్నగూడెం గ్రామ శివారులోని బ్రిడ్జి కూలిపోయి మూడు నాలుగు నెలలు కావస్తున్నా నేటి వరకు వేగవంతం చేసి అందుబాటులోకి తేకుండా ఆ బ్రిడ్జి నిర్మాణ పనులను తూతూ మంత్ర చర్యలతో కాలయాపన చేస్తుండడం పట్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. బ్రిడ్జి కింద నుంచి నామమాత్రపు రహదారి నిర్మించడం వల్ల చిన్నపాటి తేలికపాటి వర్షానికి ఇసుక లారీలతో పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి మొత్తానికి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.దానికి తోడు బ్రిడ్జి నిర్మాణపనులను పూర్తిగా చేపట్టకుండా సగానికే స్లాప్ వేసి ఇంకా సగం బ్రిడ్జి వేయకపోవడం వల్ల నిత్యం తిరిగే ఇసుక లారీల వల్ల ఎప్పటికైనా ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉన్నాయంటూ పలువురు వాపోతున్నారు.వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులను సగం కాకుండా మొత్తం కొత్తగా నిర్మాణం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే సంబంధిత రోడ్డు రవాణా శాఖ అధికారులు, పాలకవర్గాలు ప్రజల కష్టాలపై దృష్టి సారించి మార్గాన్ని త్వరిత గతిన పునరుద్ధరించాలని, అలాగే బస్సులను పునరుద్ధరించాలని పత్రిక ముఖ్యంగా కోరుకుంటున్నారు.

## నకిలీ మద్యం తయారీ కేసులో ఎవ్వరున్న ఉపేక్షించేది లేదు

- పరవాడ నకిలీ మద్యం కేసులో ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించండి
- ఎక్సైజ్ పోలీస్ అధికారులను కోరిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల




జయభేరి, పరవాడ:

మండల కేంద్రంలో గత 20 రోజుల క్రితం పట్టుబడిన నకిలీ మద్యం తయారీ వెనుక ఎవరున్నారు, ఆ కేసులో ఎంతవరకు పురోగతి సాధించారు అనేదానిపై ప్రజలకు ఎక్సైజ్ పోలీస్ అధికారులు తెలియజేయాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పరవాడలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అన్నారు. పరవాడలో ఈ నకిలీ మద్యం పట్టుబడటంపై తనకు తెలిసిన రెండు మూడు రోజుల్లోనే దీనిపై స్పందించాలని అనుకున్నప్పటికీ, ఎక్సైజ్ పోలీస్ అధికారులు పూర్తి విచారణ అనంతరం వివరాలు తెలియచేస్తామని చెప్పడంతో తాను ఇప్పటివరకు ఈ విషయం పై మాట్లాడలేకపోయానని ఆయన వివరణ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడే ఇటువంటి దుర్మార్గమైన పనులను ఏ పార్టీ వారైనా, ఎంత పెద్ద నాయకులైనా చేసినట్లయితే వారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ నకిలీ మద్యం తయారీ పై ప్రజల్లో చాలా అపోహాలు ఉన్నాయని, అతి త్వరలోనే ఎక్సైజ్ పోలీసులు దీనిపై ప్రజలకు వివరణ ఇవ్వాలని ఆయన అన్నారు. అదే విధంగా అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులు మరియు దాబాలపై కూడా పోలీస్ శాఖ వారు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన వారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ పైల జగన్నాధరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జనసేన మండలపార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాస్, జనసేన నాయకులు బుగుడి రామగోవింద్, సర్పంచ్ ఎస్ అప్పలనాయుడు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు ఎరువులు అందించాలి

- జర్నలిస్ట్ లకి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలని డిమాండ్.
- కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి నీటిని విడుదల చేయాలి
- జూలై 27న కేటీఆర్ పర్యటన
- మాజీ ఏమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :

కాంగ్రెస్ పాలనలో చెప్పులు లైన్లో పెట్టి ఎరువుల కోసం ఎదురు చూసే పరిస్థితి వచ్చింది. జిల్లాలకు మంత్రులు వస్తున్నారు పోతున్నారు మంత్రులు అంటే ప్రభుత్వాని నడిపించేవారు,ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కువగా సేద్యం చేసే జయశంకర్ భూపాలపల్లి జిల్లా అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. ఈనెల 27వ తేదీన భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండలం,ఇస్సిపేట గ్రామ మాజీ సర్పంచ్ కీ.శే కొడారి కోమురయ్య విగ్రహ ఆవిష్కరణ మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు రాక సందర్భంగా మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ... మంత్రి శ్రీధర్ బాబు జిల్లాల్లో ఎరువుల కొరత లేకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మత్తు చేయకపోవడంతో కొన్ని వేల క్యూసెక్కుల నీళ్లు సముద్ర గర్భంలో కలిసి పోతున్నాయి. ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ చేసి నీటిని విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా. అదే విదంగా భూపాలపల్లి లో నివసించే వారు వివిధ ప్రాంతాల నుండి బ్రతుకుదెరువు కోసం వచ్చిన వారు ఎక్కువ వారికీ ఇక్కడ ఇళ్ళు నిర్మించుకోవడానికి కూడా కనీస జాగా లేని వారు ఎక్కువ వాళ్ళల్లో పేదవారైన అర్హులైన లబ్దిదారులకు మేము మా ప్రభుత్వ హయాంలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా డబుల్ బెడ్ రూమ్ లబ్ది దారులను అందరి సమక్షంలో అధికారుల మధ్యలో డ్రా పద్దతిలో ఎంపిక చేయడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ లబ్ది దారుల లిస్ట్ మార్చి అంతా దళారీ వ్యవస్థను నడిపిస్తున్నారు. అదే విదంగా మీడియా మిత్రులకు గతంలో మేము ఇచ్చిన ఇళ్ళ పట్టాలను వెంటనే జర్నలిస్ట్ సోదరులకు కేటాయించాలని,అదే విదంగా వారికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.



## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ముగుస్తున్న గడువు

జయభేరి, తుర్కపల్లి, జూలై 22 :

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ఈనెల 31 వరకు ముగుస్తుందని తుర్కపల్లి ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి బిక్షమయ్య లు తెలిపారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడుతూ మండలంలోని యువతీ, యువకులు చదువును మధ్యలో ఆపేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో ప్రవేశాలను పొంది ఉత్తీర్ణులయ్యే సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. పదవ తరగతిలో ప్రవేశాన్ని పొందగోరు వారు జనన ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు తో పాటు రెండు ఫోటోలతో సంప్రదించాలని కోరారు. ఈ నెల 31 తో గడువు ముగుస్తుందని అన్నారు.

## టిజి టెట్ 2025 ఫలితాలు విడుదల

జయభేరి, హైదరాబాద్, జూలై 22:

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిజి టెట్ 2025) ఫలితాలు విడుదలయ్యాయి. ఈ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా టెట్ ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్షలు జరిగాయి.పేపర్ 1కు 63,261 మంది దరఖాస్తు చేసుకోగా, 47,224 మంది(74.65 శాతం) హాజరయ్యారు. అలాగే పేపర్ 2(మ్యాథ్స్ అండ్ సైన్స్)కు 66,686 మందికి గానూ 48,998 మంది(73.48) హాజరు కాగా, పేపర్ 2(సోషల్ స్టడీస్)కు 53,706 మందికిగానూ 41,207 మంది(76.73 శాతం) మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. మొత్తం 1,37,429 మంది పరీక్షలు రాశారు.

# సమస్యల వలయంగా మైనారిటీ గురుకులం

■ రమావత్ రమేష్ నాయక్

జయభేరి, దేవరకొండ :

బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రమావత్ రమేష్ నాయక్ విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి పిలుపుతో దేవరకొండ లోని మైనార్టీ గురుకులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు గురుకుల లోని డైనింగ్ హాల్, కిచెన్ రూమ్, తరగతి గదులను, టాయిలెట్లను పరిశీలించి విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడినా అనంతరం మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ మానస పుత్రిక అయినటువంటి గురుకులాలను రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా మైనార్టీ గురుకులాలను తీసుకువచ్చి మైనార్టీ పిల్లలను కూడా చదువు వైపు మళ్ళించాలి వాళ్లని ఉన్నంత శిఖరాలకు తీసుకెళ్లాలని సద్దేశంతోటి రాష్ట్రంలోని సుమారు 1000 గురుకులాలను తీసుకురావడం అందులో మైనార్టీ గురుకులాలను తీసుకురావడం జరిగింది కానీ నేడు మైనార్టీ గురుకులాల్లో చాలా సమస్యలు ఉన్నాయని పిల్లలకు రావాల్సినటువంటి నోట్ బుక్స్ ఇప్పటి వరకు కూడా అందించలేకపోయింది ప్రభుత్వం మరి పిల్లల చదువు మీద ఇంత అశ్రద్ధ ఎందుకు అని పరిశుభ్రత పాటించకపోవడం ఇడ్లీ పాత్రలు చాలా దారుణంగా ఉన్నాయని పిల్లలు తినే తిండిని కలుషితం మైన నీరుతో వండడం వల్ల పిల్లలు అనారోగ్య సమస్యల గురవుతున్నారని అక్కడికి వచ్చిన తల్లిదండ్రులు అందరు కూడా పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు నాతో చెప్పుకోవడం చెడిపోయిన ఆరో ప్లాంట్ ని రిపేర్ చేయకుండా అట్లనే వుంచఉండడంతోటి చాలా మంది పిల్లలు నీళ్లకు ఇబ్బంది పడుతున్నారు ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్లనే గురుకులాలు ఎలా సమస్యలు వలయంలో చిక్కొని కొట్టుమిట్టాడుతున్నాయని ఈరోజు రాష్ట్రంలో చాలామంది విద్యార్థులు చనిపోతున్న ఎంతో మంది విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న కనీసం ముఖ్యమంత్రికి చిమ్మ కుట్టినట్టు కూడా లేదని మరి వారి పిల్లలు ఇలాంటి పరిస్థితులు చదువుకుంటే ఇలానే ఉంటారా పేద ప్రజల పిల్లలంటే ఇంత చిన్న చూపా వెంటనే సమస్యలపై స్పందించి సమస్యలన్నీ తీర్చాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తా ఉన్నామని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే కాలంలో భారీ ఎత్తున కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాబా, లక్ష్మణ్, లాలయ్య, రాములు, గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# లోటస్ టెంపుల్ లో ఉచిత వరలక్ష్మీ వ్రతాలు

■ ప్రతి శుక్రవారం కుంకుమార్చన... నాల్గవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం

జయభేరి, యాదగిరిగుట్ట,జూలై 22:

ప్రసిద్ధ పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్టలో లోటస్ టెంపుల్ గా పేరుగాంచిన శ్రీ మణి ద్వీపేశ్వరీ విశ్వ జననీ పరాశక్తి పీఠం ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఉచిత సామూహిక కుంకుమార్చనలు, సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు పీఠం నిర్వాహకులు తెలిపారు. ఈ మాసంలో ప్రతి శుక్రవారం సామూహిక కుంకుమార్చన, అదే విధంగా నాల్గవ శుక్రవారం రోజున సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటలకు కుంకుమార్చన, అలాగే నాలుగవ శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నారు. ఈ వ్రతాల్లో పాల్గొనదలచిన భక్తులు తమ వెంట అవసరమైన ప్లేట్, కలశం చెంబు ,పూలు ,పండ్లు, తమలపాకులు తెచ్చుకోవాలని కోరారు. ఈ ఆలయంలో నిత్యోత్సవాలు, పక్షోత్సవాలు, మాసోత్సవాలు, వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు .భక్తులు కోరిన కోరికలు నెరవేరిచే అమ్మదయ అపారంగా ఉందని సందర్శకులు తెలుపుతున్నారు. ఈ అవకాశాన్ని భక్తులంతా వినియోగించుకోవాలని అమ్మవారి కృపకు పాత్రులై ధన ధాన్యములు, సౌభాగ్యం పొంది సుఖశాంతులతో వర్ధిల్లాలని ,తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మ కృపకు పాత్రులు కావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# కామ్రేడ్ వి.ఎస్. అచ్యుతానందన్‌కు ఘన నివాళి

జయభేరి, పరవాడ:

సిపిఎం పార్టీ ఆవిర్భావ నాయకులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి.ఎస్.అచ్యుతానందన్ మృతికి నివాళ్ళు అర్పిస్తూ మంగళవారం పరవాడ సినిమా హాల్ జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యంలో అచ్యుతానందన్ చిత్రపటానికి సిఐటియు నాయకులు కన్నూరు. నాయుడు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ నూట రెండేళ్ల నిండు జీవితం గడిపిన విఎస్ ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా ఉద్యమ జీవితానికే అంకితమయ్యారు. కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధిలో ఆటుపోట్లన్నింటినీ దగ్గరగా చూసిన యోధుడాయన. గొప్ప నిర్మాణ దక్షుడు. వివిధ పోరాటాలకు స్వయంగా నాయకత్వం వహించారు. ఆయనకు చిన్నతనంలో తల్లిదండ్రులను కోల్పోయారు. దాంతో ఆయన చదువుకు స్వస్తి పలికి, తన అన్న నడుపుతున్న టైలర్ షాపులోనే సహాయకునిగా చేరాడు. ఆ తరువాత కొబ్బరి పీచు కార్మికుడిగా చేరారు. అచ్యుతానందన్ 17 ఏళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకుడు పి.కృష్ణ పిళ్ళైను కలుసుకున్న తరువాత ఆయన జీవితం పెద్ద మలుపు తిరిగింది. విఎస్‌లోని సమర్థతను, నిర్వహణా నైపుణ్యాలను గమనించిన కృష్ణపిళ్ళై కుట్టనాడ్‌లో భూస్వాముల చేతిలో భయంకర దోపిడీకి గురవుతున్న వ్యవసాయ కార్మికుల మధ్య వుంటూ వారిని సంఘటితం చేస్తూ, పార్టీని అభివృద్ధి పరిచే బాధ్యత అప్పగించారు. విఎస్ ఆ పనిని సమర్థవంతంగా నిర్వహించారు. 1943లో కోజికోడ్‌లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ మహాసభలో అలప్పూజ నుంచి ప్రతినిధిగా పాల్గొన్నారు. ట్రావెన్కూర్ దివాన్ సిపి రామస్వామి అయ్యర్‌కు వ్యతిరేకంగా పున్నప్రవాయలార్ తిరుగుబాటు సమయంలో పార్టీ ఆదేశాల మేరకు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు. కొట్టాయంలోని పూంజార్‌లో వుండగా, ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. కస్టడీలో చిత్ర హింసలకు గురి చేశారు. వి.ఎస్. చనిపోయాడనుకుని అడవిలో పడేసి వారు వెళ్లిపోయారు. ఆయన కొన ఊపిరితో ఉన్నట్టు సహచరులు గమనించి, కొట్టాయంలో ఆస్పత్రిలో చేర్చారు. ఆ ఘటన తరువాత ఆయన రాజ్య పీడనకు, దుర్మార్గాలకు వ్యతిరేకంగా మరింత పట్టుదలతో పాల్గొన్నారు. జీవితాంతం అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ నిజమైన పోరాట యోధుడుగా, ప్రజా నాయకుడుగా నిలబడ్డారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి అప్పారావు, జి శ్రీను, నాయుడు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# కబ్జా దారులకు కనక వర్షం కురిపిస్తున్న సర్కారు భూములు

■ బోడుప్పల్ లో రోజు రోజుకు పుట్టుకొస్తూన్న ఇంటి పట్టాలు

■ తూతూ మంత్రంగా చర్యలు

జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జా దారుల పాలిట కనక వర్షం కురిపిస్తున్నాయి.ప్రభుత్వ భూములలో రాత్రి రాత్రే నిర్మాణాలు చేపడుతూ యాదేచ్ఛగా ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారు.అంతే కాకుండా ఎప్పుడో సర్కారు పంపిణీ చేసిన ఇండ్ల పట్టాలను ఇప్పుడు పాత తేదీలలో సృష్టించే విషయంలో బహిరంగ మార్కెట్ లో అందరికి తెలిసిన విషయమే. సర్కారు భూములు కబ్జాకు గురువుతున్న విషయం అందరికి తెలిసిన కనీసం వాటిని పరిరక్షించడానికి ఏలాంటి చర్యలు తీసుకోక పోవడం చూస్తుంటే కబ్జాలో "తల పాపం తిలా పిడికెడు" ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



**సర్కారు భూములే కబ్జా దారులకు ఆదాయవనరు...**

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి బోడుప్పల్ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 63/26 నుండి 63/39 లో సుమారు 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చూపిస్తున్నాయి. కానీ వాస్తవంగా మాత్రం కేవలం ఇరవై, ముప్పై రెండు ఎకరాలు మాత్రమే ఉంటుందనేది అంచనా. మిగిలిన భూమి పూర్తిస్థాయిలో కబ్జాలకు గురైంది. రాత్రికి రాత్రే ఇంటి పట్టాలు తయారు చేయాడం ఇండ్ల నిర్మాణం చేయాడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఇలా చేపట్టిన ఇండ్లల్లో ఉండేది మాత్రం పేదలే అయిన దాని నిర్మాణం వెనుక ఖద్దరు నేతల హస్తం పెద్ద యెత్తున ఉందనేది బహిరంగ రహస్యం. ఇక్కడ ప్రస్తుతం భూమి ధర గజం ముప్పై వేల వరకు ఉంటుంది. ఇక్కడ 60,120 గజాల చొప్పున ప్లాట్లు చేయాడం అ ప్లాట్లకు నోటరి లేదా పాత పట్టాలు సృష్టించి క్రయవిక్రయాలు చేయాడం జరుగుతుంది. ఈ స్థలాలలో ఎక్కువగా రాత్రి పూట లేదా ప్రభుత్వ సెలవు దినాల్లో ఎక్కువ భాగం నిర్మాణాలు చేస్తుంటారు. పేరు పెదలది కాగా ఆదాయం మాత్రం పెద్దల జేబుల్లోకి వెళ్తుంది.



**రెవెన్యూ అధికారులపై వత్తిడిలు...**

ప్రభుత్వ భూములను పూర్తి స్థాయిలో సంరక్షించి ప్రజా అవసరాలకు వినియోగించాలనేది రెవెన్యూ అధికారుల అలోచన కానీ ఇక్కడ కబ్జాలను అరికట్టడంలో రెవెన్యూ అధికారులు ఒక అడుగు ముందుకు రెండడుగుల వెనక్కి అనే చందంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణ పూర్తి స్థాయి భాద్యత రెవెన్యూ అధికారులదే అయిన కూడా చర్యలు తీసుకోవడంలో ఎందుకి నిర్లక్ష్యం అంటే వారి నుండి ఏలాంటి సమాధానం రాదు.ఎప్పుడైనా రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవడానికి వెళ్ళిన వారికి పలువురు రాజకీయ పార్టీల నేతల నుండి తీవ్రమైన వత్తిడిలు వస్తూనే ఉంటాయి.మరీ రాజకీయ నాయకుల వత్తిడిలకు తలొగ్గి సర్కారు భూములను కబ్జా చేస్తున్న వారికి సహకరిస్తారా లేక తమ వృత్తి ధర్మాన్ని ఉపయోగించి సర్కారు భూములను కాపాడుతారా అనేది వేచి చూడాలి.



**చర్యలు తీసుకుంటున్నాం**

**హసీనా,** మేడిపల్లి మండల తహసీల్దార్

బోడుప్పల్ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా ఎప్పటికప్పుడు కఠినమైన చర్యలు తీసుకుంటున్నాము.ఇప్పటికే అక్కడ భూముల వివరాలను ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక అందించడం జరిగింది. రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన పలువురిపై కేసులు నమోదు చేశాం.భవిష్యత్తులో కూడా కబ్జాకు పాల్పడిన వారెవరైనా వారిపై కఠిన చర్యలు ఉంటాయి.



# ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి

జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ జిల్లా అల్వాల్ మండలం యప్రాల్ గ్రాంలోని 171వ సర్వే నెంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఆ గ్రామంలోని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఆ స్థలం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నేతలు మాట్లాడుతూ 8ఎకరాల 20గుంటల ప్రభుత్వ స్థలాన్ని బుకబ్జాదారులు ఆక్రమించడానికి యత్నం చేస్తున్నారని, అందులో భాగంగా రాత్రికి రాత్రి స్థలంలో ఉన్న నిర్మాణాలను తొలగించడంతో పాటు, ప్రభుత్వ స్థలం అని సూచించే బోర్డులను, ప్రహరీ కంచెను కూడా తొలగించారని ఆరోపించారు. ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా అనేక పర్యాయాలు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడడంతో పాటు బూకబ్జాకు యత్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రభుత్వ స్థలాన్ని కాపాడడం కోసం పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.


# ఏటీసీల్లో కొత్త కోర్సులు



జయభేరి, హైదరాబాద్, జూలై 22:

తెలంగాణలో యువతకు నైపుణ్య శిక్షణ కోసం అధునాతన సాంకేతిక కేంద్రాల ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు ఉండాలని, జీనోమ్ వ్యాలీలో మోడల్ ఏటీసీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూడు దశల్లో ఏటీసీల అభివృద్ధి జరుగుతుందని, మొదటి రెండు దశల్లో 49 కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు.తెలంగాణ యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందించేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ ) ఏర్పాటు, పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌కు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా ఏటీసీలను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. మూడు ఫేజ్‌ల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు .ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీ ఏర్పాటు చేసి ఫార్మా, బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించే కోర్సులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తవ్వాలని, ఈ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.రాష్ట్రంలో మూడు ఫేజ్‌లలో ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఫేజ్ 1, ఫేజ్ 2, ఫేజ్ 3గా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ఫేజ్ 1లో 25, ఫేజ్ 2లో 40, ఫేజ్ 3లో 46 ఏటీసీలను అభివృద్ధి చేస్తున్నామని.. వాటి పురోగతిపై ఈ సమీక్షలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫేజ్ 1, ఫేజ్ 2లో ఇప్పటి వరకు 49 అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు.ఏటీసీల ఏర్పాటుకు అధికారులు యుద్ధ ప్రాతిపదకను పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా ఫార్మా, బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏటీసీ ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలంటూ అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు.గిగ్ వర్కర్స్ పాలసీపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిగ్ కార్మికులకు ప్రతిపాదిత పాలసీని అధికారులు రేవంత్ రెడ్డి వివరించారు. వీళ్ల కోసం అధికారులు ఒక చట్టబద్ధమైన గుర్తింపు అంశాలన్ని పాలసీలో ప్రతిపాదించారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ కార్మికుల పాలసీపై అధికారులకు పలు సూచనలు చేశారు. గిగ్ వర్కర్స్ సమాచారం మొత్తం ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలంటూ సీఎం సూచించారు.

# పంచాయతీ ఎన్నికలకు కొత్త ఓటర్ల జాబితా..



జయభేరి, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించింది. పంచాయతీలు, వార్డుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పూర్తిస్థాయి సమాచారంతో జాబితా తయారుచేయాలనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని వార్డుల వారీగా ఓటర్ల జాబితాను రూపొందించే అవకాశం ఉంది. ఇప్పటికే ఓటర్ల జాబితా సిద్ధమవగా.. పంచాయతీలు, వార్డుల సంఖ్య పెంచాలనే డిమాండ్లతో కొత్త ఓటర్ లిస్టు తయారు చేస్తున్నట్లు సమాచారం.

ప్రభాత జయభేరి
సినిమా
23-07-2025
బుధవారం
jayabheridaily.com



# అమెరికా వీధుల్లో రచ్చ

తెలుగు టెలివిజన్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి ప్రియాంక జైన్. ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా కనిపిస్తుంటారు. తన గ్లామరస్ ఫొటోలతో కుర్రకారును మెస్మరైజ్ చేస్తూ, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రత్యేక సందర్భాలను అభిమానులతో పంచుకుంటూ ఉండే ఈ బ్యూటీ ఇటీవల మరోసారి హాట్ టాపిక్ అయింది. ప్రియాంక, నటుడు శివకుమార్‌తో గత ఐదేళ్లుగా ప్రేమలో ఉన్నట్టు టాలీవుడ్ వర్గాల్లో టాక్. చాలాకాలంగా వీరి ఎంగేజ్‌మెంట్, పెళ్లి గురించి గాసిప్స్ తెగ హల్‌చల్ చేస్తున్నా, ఇప్పటివరకు ఈ జంట అధికారికంగా స్పందించిందిలేదు. అయితే ఇటీవల కొన్ని ఇంటర్వ్యూల్లో "వచ్చే ఏడాది పెళ్లి పీటలు ఎక్కుతాం" అంటూ చెప్పడంతో అభిమానుల్లో ఆనందానికి అవధులే లేకుండా పోయింది. మౌనరాగం, జానకి కలగనలేదు లాంటి సీరియల్స్ ద్వారా బుల్లితెరపై గుర్తింపు తెచ్చుకున్న ప్రియాంక, చెల్తే చల్తే సినిమాతో వెండితెరకు అడుగుపెట్టింది. అయితే సినిమాల్లో అంచనాల మేరకు అవకాశాలు రాకపోయినా, సీరియల్స్ ద్వారా స్టార్ హీరోయిన్స్ రేంజ్‌లో పాపులారిటీ సంపాదించుకుంది. తెలుగు బిగ్ బాస్ షోలో పాల్గొని తన ఆటతీరు, ప్రవర్తనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది ప్రియాంక. బిగ్ బాస్ షో తర్వాత గ్లామర్ పరంగా మరింత బోల్డ్ అవతారంలోకి మారింది అందాల ముద్దుగుమ్మ ప్రియాంక. సోషల్ మీడియాలో తరచూ హాట్ ఫొటోషూట్లతో తెగ హల్‌చల్ చేస్తున్న ఈ నటి, తాజాగా అమెరికాలో శివకుమార్‌తో కలిసి విహరిస్తున్న ఫొటోలు షేర్ చేసింది. ఈ ఫొటోల్లో వీరి మధ్య కెమిస్ట్రీ స్పష్టంగా కనిపించడంతో, కొంతమంది నెటిజన్లు "నడి రోడ్డుపై ఈ రొమాన్స్ ఏంటి?" అంటూ క్రేజీ కామెంట్లు చేస్తున్నారు. అయినా కూడా, ఈ జంటకు సోషల్ మీడియాలో ఫాలోయింగ్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం ప్రియాంక, శివ కుమార్ తమ కెరీర్‌పైనే దృష్టి పెట్టినట్టు తెలుస్తుంది.

# ఈ స్టార్ కిడ్ ఏకంగా 50 స్క్రిప్టులకు నో చెప్పాడట..!



టాలీవుడ్ సీనియర్ యాక్టర్ శ్రీకాంత్ నటవారసుడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చాడు రోషన్. చైల్డ్ ఆర్టిస్టుగా కెరీర్ మొదలుపెట్టి పెళ్లి సందD సినిమాతో హీరోగా డెబ్యూ ఇచ్చాడు. ఎంట్రీతోనే నటనలో తన మార్క్ చూపించేందుకు గట్టిగానే ప్రయత్నించాడు. ఈ యువ నటుడు ప్రస్తుతం స్పోర్ట్స్ డ్రామా ప్రాజెక్ట్ ఛాంపియన్ సినిమాపై ఫోకస్ పెట్టాడు. ఈ మూవీ షూటింగ్ చివరి దశలో ఉంది. కాగా రోషన్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర కథనం నెట్టింట వైరల్ అవుతోంది. గత ఏడాదికాలంగా రోషన్ తండ్రి శ్రీకాంత్‌తో కలిసి ఏకంగా 50 స్క్రిప్టులను తిరస్కరించాడట. రోషన్ కొత్త సినిమాకు సంబంధించి ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదని ఫిక్స్ అయ్యాడట శ్రీకాంత్. తన కొడుకు కెరీర్ విషయంలో స్క్రిప్టుల ఎంపికపై ఆచితూచి వ్యవహరిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. తాజా టాక్ ప్రకారం ఛాంపియన్ విడుదలైన తర్వాత రోషన్ కొత్త సినిమా ప్రకటన ఉండబోతుంది. పలువురు టాప్ ప్రొడ్యూసర్స్ రోషన్‌కు అడ్వాన్స్‌లు కూడా చెల్లించినట్టు మరో కథనం కూడా రౌండప్ చేస్తోంది. నేషనల్ అవార్డు విన్నింగ్ ఫిల్మ్ మేకర్ ప్రదీప్ అద్వైతం ఛాంపియన్ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్‌తో కలిసి స్వప్నా సినిమా నిర్మిస్తోంది.

# ఈ బ్యూటీ ఎవరో తెల్సా..




సుడిగాలి సుధీర్ హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న 'సర్కార్ సీజన్5' ఓటీటీలో ట్రెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఆహాలో స్ట్రీమింగ్ అవుతోన్న ఈ గేమ్ షో సీజన్ 5 జూన్ 6 నుంచి మొదలై.. సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. సుధీర్ హోస్టింగ్, సెలబ్రిటీల సందడితో.. ఇప్పటిదాకా సీజన్ 5లో ఏడు ఎపిసోడ్లు కాగా.. ఈసారి ఇందులో పాల్గొనేందుకు సాధారణ ప్రేక్షకులకు కూడా అవకాశం కల్పించింది సర్కార్ గేమ్ షో. ఇది ఇలా ఉంటే.. సుధీర్ హోస్టింగ్‌తో, గేమ్ మధ్యలో వచ్చే 'లస్సీ' పాప నెట్టింట తెగ వైరల్ అవుతోన్న విషయం విదితమే. అమ్మాడి అందాలకు కుర్రకారు తెగ ఫిదా అయిపోయారు. మరి ఆమె ఎవరంటే.? 'లస్సీ' అమ్మాడి పేరు ఇషికా రాయ్. హైదరాబాద్‌కు చెందిన ఈ బ్యూటీ.. ఫ్యాషన్ మోడల్‌గా మంచి పేరు తెచ్చుకుంది. పలు ప్రముఖ బ్రాండ్స్‌కి యాడ్స్ చేయడమే కాకుండా.. ఫ్యాషన్ మ్యాగజైన్లకు టాప్ మోడల్‌గా ఫోటోషూట్ చేసింది. ఇన్‌స్టాలో ఈ అమ్మాడికి ఫ్యాన్ ఫాలోయింగ్ గట్టిగానే ఉంది. సుమారు 72 వేల మంది ఈమెను ఫాలో అవుతుండగా.. ఎప్పటికప్పుడు హాట్ ఫోటోలు షేర్ చేస్తూ కుర్రాళ్లకు కునుకులేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. మరి లేట్ ఎందుకు ఆమె లేటెస్ట్ ఫోటోలపై మీరూ ఓసారి లుక్కేయండి.

# రష్మి షాకింగ్ నిర్ణయం..



ప్రస్తుతం జబర్దస్త్, శ్రీదేవీ డ్రామా కంపెనీతో పాటు పలు టీవీషోలతో బిజి బిజీగా ఉంటోంది యాంకర్ రష్మి. సినిమాల్లోనూ మెరుస్తోంది. ఇక సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటోంది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే తన గ్లామరస్ ఫొటోలు, వీడియోలను ఫాలోవర్లతో పంచుకుంటుంది. అయితే ఉన్నట్లుండి రష్మి ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. దీనిని చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఆమెకు ఏమైందంటూ? నెట్టింట ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. 'ప్రస్తుతం నేను వ్యక్తిగతంగానూ, వృత్తిపరంగానూ కాస్త ఇబ్బందులో ఉన్నాను. అలాగే సోషల్ మీడియాలో చెప్పే అడ్డమైన నీతులు వినే ఓపిక, తీరిక నాకు లేదు. అందుకే నెల రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. నేను మళ్లీ బలంగా, ధైర్యంగా తిరిగొస్తానని హామీ ఇస్తున్నాను. నేను ఇంకా చాలా నిరూపించుకోవాల్సి ఉంది. నా శక్తిని నేను పునరుద్ధరించుకోవాల్సిన అవసరముంది. దానికి మీ డిజిటల్ ఎంకరేజ్ మెంట్ అవసరం లేదు. నాకున్న కాన్ఫిడెన్స్ తో దాన్ని సాధించుకోలగను' నా దృఢమైన ఆత్మవిశ్వాసాన్ని నేనెప్పుడు కోల్పోలేదు. అదెప్పుడూ నా దగ్గరే ఉంటుంది. అయితే ఎక్కడో ఓ చోట నేను బాగా కుంగిపోతున్నాను. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం కనుక్కోవాల్సిన సమయం ఆసన్నమైంది. సోషల్ మీడియాలో నేను యాక్టివ్‌గా లేకపోయినా మీ ప్రోత్సాహం, ప్రేమ, సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాను' అని రష్మి రాసుకొచ్చింది.

# వైజాగ్‌లోను హరిహర వీరమల్లు ఈవెంట్.. ఎప్పుడు, ఎక్కడ?




పవన్ కళ్యాణ్ సినిమాల కోసం ఎదురుచూసే అభిమానులకు ఊరట కలిగిస్తూ, చాన్నాళ్ల తర్వాత ఆయన నటించిన చిత్రం 'హరిహర వీరమల్లు' ప్రపంచవ్యాప్తంగా జూలై 24న విడుదలకు సిద్ధమైంది. సుమారు ఐదేళ్లుగా వాయిదాల మధ్య సాగిన ఈ పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్, ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రావడంతో ఈ ప్రాజెక్టుపై ఉన్న నిరుత్సాహం ఒక్కసారిగా తలకిందులైంది. 24 గంటల్లోనే ఈ ట్రైలర్ అత్యధిక వ్యూస్ సొంతం చేసుకొని, 'పుష్ప 2' రికార్డును అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ ఒక ధర్మ యోధుడిగా, చారిత్రక పాత్రలో కనిపించనున్నాడు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఔరంగజేబ్ పాత్రలో నెగెటివ్ రోల్‌లో కనిపించనున్నాడు. 'హరిహర వీరమల్లు: పార్ట్ 1 – స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' పేరిట ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. రిలీజ్‌కు ముహూర్తం దగ్గరపడుతుండటంతో, చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. ఇటీవల హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించిన చిత్ర బృందం ఇప్పుడు వైజాగ్‌లోను గ్రాండ్‌గా ఓ కార్యక్రమం జరపనుంది. ఈవెంట్‌ను వైజాగ్‌లోని బీచ్ రోడ్ వద్ద ఉన్న ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నారు. రేపు సాయంత్రం 4గం.లకి ఈవెంట్ ప్రారంభం కానుండగా, కార్యక్రమానికి చిత్ర బృందం మొత్తం హాజరు కానుంది. పలువురు రాజకీయ ప్రముఖులు కూడా కార్యక్రమంలో సందడి చేయనున్నట్టు తెలుస్తుంది.

తొలుత తిరుపతి లేదా విజయవాడలో నిర్వహించాలనుకున్నా, అనివార్య కారణాల వల్ల లొకేషన్ మార్చారు. ఈవెంట్‌కి పవన్ అభిమానులు, జనసైనికులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో, మేకర్స్ అన్నీ ఏర్పాట్లు జాగ్రత్తగా చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తుండటంతో, ఆయన సినిమాకు క్రేజ్ మరింత పెరిగింది. అందుకే అన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూషన్ హక్కుల కోసం ఫ్యాన్సీ ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు తో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.దర్శకత్వాన్ని క్రిష్ జాగర్లమూడి & జ్యోతి కృష్ణ సంయుక్తంగా నిర్వహించగా, ఏఎం రత్నం సమర్పణలో, ఆయన సోదరుడు దయాకర్ రావు నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. అనుపమ్ ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు వంటి ప్రముఖులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314**. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com